
5 6 7 8 1
5 6 M1 3
5 6 M2 3
5 6 M3 3
5 6 M4 3
5 6 M5 3
4
3
1 2

పవిత్ర జపమాల
1. Sign of the Cross
శ్లీవ గురుతు
పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున, ఆమెన్.

2. Apostles Creed
విశ్వాస సంగ్రహము
పరలోకమును, భూలోకమును సృష్టించిన
సర్వశక్తిగల పితయైన సర్వేశ్వరుని విశ్వసించుచున్నాను.
అతని యొక్క ఏకసుతుడును మన యొక్క నాధుడునైన
యేసు క్రీస్తును విశ్వసించుచున్నాను.
ఇతడు పవిత్రాత్మ వలన గర్భవతి అయిన కన్య మరియమ్మ నుండి పుట్టెను.
పోంస్యు పిలాతుని అధికారమునకు లోనై, పాటుబడి, శ్లీవ మీద
కొట్టబడి, మరణము పొంది, సమాధిలో ఉంచబడెను.
పాతాళమునకు దిగి, మూడవనాడు చనిపోయిన వారాలలో నుండి లేచెను.
పరలోకమునకు ఎక్కి సర్వశక్తిగల పితయైన
సర్వేశ్వరుని కుడిప్రక్కన కూర్చొని ఉన్నాడు.
అక్కడనుండి జీవించువారలకును, చనిపోయినవారలకును
తీర్పు చేయుటకు వచ్చును.
పవిత్రాత్మను విశ్వసించుచున్నాను.
పరిశుద్ధ కతోలిక సభను, పునీతుల సంబంధ ప్రయోజనమును
విశ్వసించుచున్నాను.
పాపముల మన్నింపును విశ్వసించుచున్నాను.
శరీరము యొక్క ఉత్థానమును విశ్వసించుచున్నాను.
నిత్య జీవమును విశ్వసించుచున్నాను. ఆమెన్.

3. Our Father:
పరలోక జపము
పరలోకమందుండెడు మా యొక్క తండ్రీ!
మీ నామము పూజింపబడునుగాక!
మీ రాజ్యము వచ్చునుగాక!
మీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు
భూలోకమందును నెరవేరును గాక.
నానాటికి కావలసిన మా అన్నము
మాకు నేటికి ఇవ్వండి.
మా యొద్ద అప్పుబడినవారిని మేము మన్నించునట్లు
మా అప్పులను మీరు మన్నించండి .
మమ్ము శోధనయందు ప్రవేశిపంనివ్వక
కీడులో నుండి మమ్ము రక్షించండి. ఆమెన్.
(మత్తయి 6:9-13, లూకా 11:2-4)

4. Hail Mary:
మంగళ వార్త జపము
దేవరప్రసాదము చేత నిండిన మరియమ్మా! వందనము.
ఏలినవారు మీతో ఉన్నారు.

స్త్రీలలో అశీర్వదింపబడినవారు మీరే.
మీ గర్భఫలమగు యేసు అశీర్వదింపబడినవారు అగునే
పరిశుద్ధ మరియమ్మా! సర్వేశ్వరుని యొక్క మాతా!
పాపాత్ములమై యుండెడు మా కొరకు
ఇప్పుడును, మా మరణ సమయమందును ప్రార్ధించండి. ఆమెన్.
(లూకా 1:28, 42)

5. Glory Be
త్రీత్వ స్తోత్రము
పితకు పుత్రునకు పవిత్రాత్మకు మహిమ
ఆదిలోవలె ఇప్పుడును, ఎల్లప్పుడును కలుగునుగాక! ఆమెన్.

6. The Fatima Prayer
ఓ నా యోసువా! మా పాపాలు మన్నించండి.
మమ్ము నరకాగ్ని నుండి కాపాడండి.
ఆత్మలన్నిటినీ, ముఖ్యముగా మీ కృప  అత్యవసరమైనవాటిని
మోక్షమునకు తీసికొని పొండి. ఆమెన్.

7. Hail Holy Queen
కృపా రసముగల మాతా
కృపారసముగల మాతయైయుండెడి రాజ్ఞీ! వందనము
మా జీవమా! మా మధురమా! మా శరణమా! వందనము
పరదేశులమై యుండెడు మేము ఏవకు చెందిన బిడ్డలము
మిమ్ము చూచి మొరపెట్టుచున్నాము
ఈ కన్నీటి కనుమయందు ప్రలాపించి ఏడ్చేడు మేము
మిమ్ము చూచి నిట్టూర్పు విడుచుచున్నాము
అందువలన మా కొరకు మనవి చేసెడు తల్లీ!
మీ దయారసముగల కన్నులను మా మీదకు త్రిప్ప నవదరించండి.
ఇదిగాక, ఈ పరదేశము గడచిన తరువాత
ఆశీర్వదింపబడిన  మీ గర్భఫలమగు యోసునాధుని ప్రత్యక్షమైన
దర్శనమును మాకివ్వ నవదరించండి.
కృపగల తల్లీ! దయారసముగల తల్లీ!
ఓ మధురమైన కన్యమరియమ్మా! మా కొరకు ప్రార్ధించండి. ఆమెన్

8. Closing Prayer
ముగింపు ప్రార్ధన
మీ ప్రభుడవగు ఓ సర్వేశ్వరా! మీ సేవకులమగు మాకు
శారీరక మానసిక ఆరోగ్యమును అనుగ్రహించండి.
నిత్యకన్యకయగు పరిశుద్ధ కన్యమరియమ్మగారి
అద్బుతమైన ప్రార్ధన మూలముగా
మాకు ఇహలోక దు:ఖదురితముల నుండి విముక్తిని కలిగించండి.
ఆ పిమ్మట పరలోక నిత్యానందంలో ప్రవేశించి తరించే
వరాన్ని దయచేయండి.
మీ కుమారుడైన క్రీస్తు ద్వారా ఈ మనవి చేయుచున్నాము. ఆమెన్.

Joyful

సంతోష దేవ రహస్యములు (సోమ, శని వారములు)
M1. గాబ్రియేలు సన్మనస్కుడు దేవమాతకు మంగళవార్త చెప్పుట (లూకా 1:26-38)
M2. దేవమాత పునీత ఎలిజబేతమ్మను సందర్శించుట (లూకా 1:39-56)
M3. ఏసు పుట్టుకను గురించి (లూకా 2:1-21)
M4. బాలఏసు దేవాలయములో కానుకగా ఒప్పగింపబడుట (లూకా 2:22-38)
M5. దేవమాత కానకబోయిన బాలేసును దేవాలయములో కనుగొనుట (లూకా 2:41-52)

Luminous
ప్రకాశిత దేవ రహస్యములు (గురు వారము)
M1. యోర్దాను నదిలో యేసు బాప్తిస్మము పొందుట (మత్తయి 3:13-16)
M2. కానా పల్లెలో పెండ్లి (యోహాను 2:1-11)
M3. క్రీస్తు దేవుని సువార్తను ప్రకటించుట (మార్కు 1:14-15)
M4. దివ్యరూప ధారణ (మత్తయి 17:1-8)
M5. ప్రభు భోజనము (మత్తయి 26:26-30)

Sorrowful
దు:ఖ: దేవ రహస్యములు (మంగళ, శుక్ర వారములు)
M1. గెత్సెమనిలో ఆవేదన (మత్తయి 26:36-56)
M2. ఏసును యూదులు రాతి స్తంభమునకు కట్టి కొట్టుట (మత్తయి 27:26)
M3. యూదులు ఏసు ప్రభుని తిరుసిరస్సున ముండ్ల కిరీటము పెట్టి కొట్టుట (మత్తయి 27:27-31)
M4. ఏసు స్లీవను మోసుకొని పోవుట (మత్తయి 27:32)
M5. ఏసు స్లీవమీద కొట్టబడి మరణము పొందుట (మత్తయి 27:33-56)

Glorious
మహిమ దేవ రహస్యములు (బుధ, శని వారములు)
M1. ఏసు ఉత్థాన మగుట (మార్కు 16:1-7)
M2. ఏసు మోక్షారోహణమగుట (మార్కు 16:14-20)
M3. పవిత్రాత్మ సర్వేశ్వరుడు అపోస్తులులపై వేంచేసి వచ్చుట (అపోస్తులు 2:1-11)
M4. దేవమాత ఆత్మ శరీరములతో మోక్షమునకు ఎత్తబడుట (లూకా 1:41-50)
M5. దేవమాత పరలోక భూలోక రాజ్ఞిగా స్థాపించబడుట (దర్శన గ్రంథము 12:1)